మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణ చెప్పాలి

శ్రీరాంపూర్, అక్టోబరు 7 (ఆంధ్ర జ్యోతి) : రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను దూషిస్తూ మరో రాష్ట్ర మం త్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు సింగరేణి మాదిగ ఉద్యో గుల సంఘం శ్రీరాంపూర్ నాయకులు సదిరం రాజేంద్ర ప్రసాద్, చెరిపెల్లి సు రేష్, నెలబోయిన కుమార్ ఒక ప్రకట నలో తెలిపారు. సాటి మంత్రిపై మీడి యా ముందే అలాంటి మాటలు మా ట్లాడడం తగదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పని పక్షంలో నిరసనలు ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

సమ్మెలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు..

● వంట పనిలో ఉపాధ్యాయులు



దండేపల్లిలో మధ్యాహ్న భోజనం తయారీలో ఉపాధ్యాయులు

దండేపల్లి అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): పెండింగ్ బిల్లులు చెల్లించాలనే డిమాండ్‌తో మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలో ఉండగా ఉపాధ్యాయులకు వంట తిప్పలు తప్పలేదు. దండేపల్లి మండలంలో శనివారం నుంచి తొమ్మిది ఉన్నత పాఠశాలలతో పాటు లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో పనిచేసే మధ్యాహ్న భోజన నిర్వాహకులు సమ్మెబాట పట్టారు. దీంతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణ బాధ్యత ఆయా పాఠ శాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై పడింది. చేసేదేమీ లేక కత్తి పట్టి కూరగాయలు కోస్తూ గరిట పట్టి వంట చేసి విద్యార్థుల ఆకలి తీర్చారు. నిర్వాహకులు సమ్మెలో ఉన్నారని ఊరుకోకుండా విద్యార్థుల కడుపు ఎండొద్దనే ఉద్దేశ్యంతో ఉపాధ్యాయులు ఈ పనికి పూనుకున్నారు.

ఐఎన్‌టీయూసీ సభ్యత్వ నమోదు

శ్రీరాంపూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఆర్కే న్యూటెక్ గనిపై యూనియన్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ముఖ్య అతిథిగా కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్‌రావు హాజరయ్యారు. ఉద్యోగులు, సూపర్‌వైజర్లకు సభ్యత్వ నమోదు పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గరిగె స్వామి, తిరుపతిరాజు, ల్యాగల శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి మ్యాదరి మహేందర్, పిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పాత మంచిర్యాలలో గోదావరి వరదలో మునిగిన పత్తి పంట (ఫైల్)

హెలికాప్టర్ ద్వారా ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి (ఫైల్)

పంట నష్టం చెల్లించేదెప్పుడో..?

- గోదావరి ఉప్పొంగడంతో నీట మునిగిన వరి, పత్తి
- జిల్లాలో 13వేల పై చిలుకు ఎకరాలు వరదలపాలు
- ప్రకృతి వైపరిత్యాలతో రైతులకు తీరని నష్టం
- ప్రతిపాదనలకే పరిమితం అవుతున్న పరిహారం చెల్లింపులు
- సీఎం హామీ ఇచ్చినా ముందుకు కదలని ప్రక్రియ

మంచిర్యాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఈ యేడు భారీ వర్షాల కారణంగా పంటలు కోల్పోయిన రైతంగానికి ఇప్పటి వరకు పరిహారం అందించలేదు. ఆగస్టు 28న జిల్లాలో కురిసిన భారీ వర్షాలు రైతులకు తీరని నష్టం మిగిల్చాయి. అల్పపీడన ప్రభావం కారణంగా అప్పుడు రెండు రోజులపాటు ఏకధాటిగా కురిసిన భారీ వర్షాల కారణంగా పెద్ద మొత్తంలో పంటలకు నష్టం వాటిల్లింది. వర్షాల కారణంగా నాట్ల దశలో ఉన్న వరి వరదల్లో కొట్టుకుపోగా, ఏపుగా పెరుగుతున్న పత్తిపంట పూర్తిగా నీట మునిగింది. ఈ సంవత్సరం వర్షాకాలం సీజన్ ప్రారంభమైన నాటి నుంచి నాలుగు దఫాలుగా వర్షాలు రైతులను కడుపుకోతకు గురిచేశాయి.

ప్రతిపాదనలకే పరిమితం....!

అకాలవర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10వేల పరిహారం అందిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. అయితే మార్చి నుంచి మొదలుకొని ఆగస్టు వరకు కురిసిన వర్షాల కారణంగా రైతులకు జరిగిన నష్టాన్ని వ్యవసాయశాఖ అధి కారులు అంచనా వేసి, సంబంధిత రిపోర్టును ప్రభుత్వానికి అందజేశారు. ఎనిమిదినెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు బాధిత రైతులకు పరిహారం అందలేదు. మార్చి నుంచి మే వరకు జరిగిన నష్టం అధికా రుల అంచనా ప్రకారం రూ. 3కోట్ల 50లక్షల 63వేల250 ఉంటుంది. అలాగే ఆగస్టులో 28వ తేదీ వరకు సుమారు రూ. 25కోట్ల మేర నష్టం వాటిల్లింది.

జిల్లాలో 13వేల ఎకరాల్లో నష్టం...

ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షం కారణంగా జిల్లాలో 7781 మంది రైతులకు చెందిన 13126 ఎకరాల్లో పంటలు వరద పాలయ్యాయి. జిల్లాలోని భీమిని, తాండూరు, మందమర్రి, నెన్నెల, వేమనపల్లి, కన్నెపల్లి, కోటపల్లి, బెల్లంపల్లి, లక్షెట్టిపేట, కాసిపేట, హాజీపూర్, చెన్నూరు, జైపూరు, జన్నారం మండలాల్లో 3215 మంది రైతులకు చెందిన 4964 ఎకరాల వరి పంట నీట మునగగా, 4538 మంది రైతులకు చెందిన 8107 ఎకరాల పత్తి చేలలో నీరు నిలిచింది. అలాగే 13 మంది రైతులకు చెందిన 35 ఎకరాల మిర్చి, 15 మందికి చెందిన 20 ఎకరాల కూరగాయల సాగు సైతం వర్షార్పణం అయింది. వర్షాల కారణంగా వరికి ఎకరాకు రూ. 10వేల చొప్పున రూ. 4 కోట్ల 96 లక్షల 40 వేల వరకు నష్టం వాటిల్లగా, పత్తి పంటకు ఎకరాకు రూ. 15వేల చొప్పున మొత్తం 12 కోట్ల 16 లక్షల 5వేల రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు అంచనా. భారీ వర్షాలకు తోడు ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు తెరవడంతో గోదావరి ఉగ్ర రూపం దాల్చిన కారణంగా నది పరివాహక ప్రాంతాల్లో అదే నెల 29న వేలాది ఎకరాల్లో ఏపుగా పెరిగిన పంట ముంపునకు గురైంది. అలాగే మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన అకాల వర్షాల కారణంగా వివిధ రకాల చేతికి వచ్చిన పంట పెద్ద మొత్తంలో నీటి పాలైంది. పై మూడు నెలల్లో ఏకంగా 2310 మందికి చెదిన 3505 ఎకరాల పంట నీట మునగా, ఆగస్టులో వేలాది ఎకరాలు నీట మునగగా, బాధిత రైతులకు కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది.

సీఎం హామీ ఇచ్చినా అందని పరిహారం...!

భారీ వర్షాల కారణంగా గోదావరి ఉగ్రరూపం దాల్చడంతో ముఖ్యంగా రైతులకు భారీ నష్టం సంభవించింది. వరదల ప్రభావాన్ని...

-మిగతా 7లో

నిబంధనలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేస్తాం

● డీసీపీ భాస్కర్



మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

మంచిర్యాల క్రైం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి) : టపాసుల విక్రయాల్లో నిబంధనలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేస్తామని డీసీపీ భాస్కర్ ఉన్నారు. మంగళవారం టపాసుల విక్రయదారుల హోల్ సేల్స్ యజమానులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైనా బాంబులను విక్రయించరాదన్నారు. విక్రయదారులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, 16వరకు అనుమతులు ఇస్తామన్నారు. ముందస్తుగా టపాసుల దుకాణం ఏర్పాటు చేసుకునే స్థల యజమానితో ఒప్పందం చేసుకొని ఒప్పందం ప్రకారం గ్రామ పంచాయతీ, మున్సిపల్ పరిధిలో అందరి అధికారుల అనుమతులు తీసుకోవాలన్నారు. టపాసుల దుకాణ సముదాయంలో పార్కింగ్ స్థలాన్ని విధిగా ఏర్పాటు చేసుకోవాలని, అగ్ని మాపక శాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ ముందుగా టపాసు దుకాణాలు జనావాసాలకు దూరంగా ఉండాలనిసూచించారు. దీపావళి పండుగను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సీఐ ప్రమోద్‌రావు,రూరల్ సీఐ అశోక్, ఎస్సైలు, ఏఎస్సైలు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



లక్షెట్టిపేట కోర్టులో విధులను బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

దండేపల్లి (లక్షెట్టిపేట) అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తిపై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం లక్షెట్టిపే ట కోర్టులో న్యాయవాదులు తామ విధులను బహిష్కరించారు. కోర్టులో విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. లక్షెట్టిపేట బార్ అసోసి యేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొమిరెడ్డి సత్తన్న, ప్రదీప్‌కుమార్‌లు మాట్లాడుతూ సుప్రీమ్ కోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు న్యాయవాదులపై దాడి జరగడం సాధారణ విషయం కాదన్నారు.

ఇది న్యాయవ్యవస్థపై జరిగిన దాడిగా పరిగణించాలని దినదినం పెరుగుతున్న దాడులకు ఖండిస్తూ న్యాయవాద రక్షణ చట్టం తీసుకరావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నళిన్‌కాంత్, న్యాయవాదులు రెడ్డిమల్ల ప్రకాశం, సదాశివ, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, గోవిందరావు, గడికొప్పుల కిరణ్, నగరు రవీందర్, షఫీక్, తాజోద్దీన్ పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : దండేపల్లి మండల కేంద్రంలో ఈ నెల 9న జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా, జగిత్యాల జిల్లా కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం నాయకులు నూత న్‌కుమార్, కనికరపు అశోక్‌లు తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్‌రాములు, ఉపాధ్యక్షురాలు పద్మ, ఉపాధ్యక్షుడు రాఘవులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమా వేశానికి ప్రజలు, రైతులు, కూలీలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈసమావేశంలో నాయకులు తిరుపతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంలో వైభవంగా పౌర్ణమి జాతర



గూడెంలో సత్యదేవుడిని దర్శించుకుంటున్న భక్తులు

దండేపల్లి అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): గూడెం శ్రీ సత్యనారాయణస్వామి దేవాలయంలో పౌర్ణమి జాతర ఘనంగా జరిగింది. మంగవారం భక్తులు కుటుంబసమేతంగా గూడెంకు తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పౌర్ణమి సందర్భంగా ఆలయ అర్చకులు సత్యదేవుడికి నిత్యపూజ, ప్రత్యేక ఆలంకరణ పూజలతో పాటు వేదమంత్రో చ్చారణల మధ్య ప్రత్యేకపూజలను ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయంలో అన్ని ఏర్పాటు చేసినట్లు ఆలయఈవో సంకటాల శ్రీనివాస్ పేర్కోన్నారు.

పంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

● కలెక్టర్‌కుమార్ దీపక్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్‌కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): రెండవసాధారణ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్‌చాంబర్‌లో రిటర్నింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల ప్రజా పరిషత్ ఎన్నికలు రెండు విడతల్లో ఉంటాయన్నారు. జిల్లాలో 16 జడ్పీటీసీ, 129ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. ఈనెల 9న ఉదయం 10.30 గంటల నుంచి 11వ తేదీ సాయంత్రం 5గంటల వరకు నామినేసన్‌ల స్వీకరణ ఉంటుందని, 12న నామినేషన్‌ల పరిశీల, చెల్లు బాటయ్యే నామినెటెడ్ అభ్యర్థుల జాబితా, 13న అప్పీళ్ల స్వీకరణ, 14న అప్పీళ్ల పరిష్కరణ, 15న మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ, 3గంట లతర్వాత పోటీచేసే అభ్యర్థుల జాబితా ప్రచురణ, 23న పోలింగ్, నవంబర్ 11న ఓట్లలెక్కింపు ఉంటుంద న్నారు. నామినేషన్‌ల స్వీకరణలో నిబంధనలు పాటిం చాలన్నారు. నామినేషన్‌ఫారాలు, రిజిష్టర్‌లు సక్రమం గా నిర్వహించాలన్నారు. నామినేషన్‌ల సమయంలో వీడియోగ్రఫీ ఉండాలన్నారు. ఎన్నికలగుర్తులు కేటా యించే సమయంలో జాగ్రత్త వహించాలన్నారు. 1995 సంవత్సరం తర్వాత ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ సంతానం కలిగిన అభ్యర్థులు పోటీకి అనర్హులని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించాలని, నిబందనలను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ సమావేశంలో డీసీపీ భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పాల్గొన్నారు.

మహనీయుల ఆశయాలు స్ఫూర్తిదాయకం

మంచిర్యాల కలెక్టరేట్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : మహనీయుల ఆశయాలు అందరికి స్ఫూర్తిదాయకమని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టర్ చాంబర్‌లో మహర్షి వాల్మీకి జయంతి, కొమురంభీం వర్ధంతిలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన రామాయణం సత్యం, నీటి, ధర్మం మనకు అందించిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ పాలనకు ఎదురు నిలిచి పోరాడిన వీర యోధుడు కొమురంభీం అన్నారు. వారి ఆదర్శాలను భావి తరాలకు స్ఫూర్తిగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూటి కలెక్టర్ మొహ్మద్ విలాయత్ అలీ, అధికారులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య భీం చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయురాలు క్రిష్ణవేణి, ఉపాధ్యాయులు నరేంద్రకుమార్, చంద్రయ్య, లక్ష్మణ్, ఉపేందర్, నవీన్, నరేశ్‌లు పాల్గొన్నారు.

దండేపల్లి : ఆదివాసీ గిరిజనుల హక్కుల సాధన నైజాంకు వ్యతిరేకంగా సమర బేరి మోగించిన యోధుడు కుమరం భీం ఆశయ సాధనకు కృషి చేయాలని గ్రామ పటేల్ కోమురం హన్మంతు, నాయకులు తత్ర అర్జున్‌లు అన్నారు. మండలంలోని కుందేళ్లపహా డ్‌లో వేడుకలను మంగళవారం భీం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కోమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గిరిజనులు శంకర్, తిరుపతి పాల్గొన్నారు.

దండేపల్లి (లక్షెట్టిపేట) : లక్షెట్టిపేటలో మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కమిషనర్ విజయ్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళ్లుర్పించారు. కార్యక్రమంలో మున్సిపాలిటి మేనేజర్ రాజశేఖర్, ఆర్‌టి రాజశేఖర్, టీపీఎస్ శ్యామ్‌సుందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ కందుల రాజేష్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కాసిపేట: కుమరం భీం వర్ధంతి, జయంతిలను రాష్ట్ర పండగగా ప్రభుత్వం గుర్తించడం పట్ల ఆదివాసీ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం దేవా పూర్‌లో తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఆడె జంగు మాట్లాడుతూ భీం వర్ధంతిని, జయంతిని రాష్ట ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడానికి నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం దేవాపూర్‌లోని కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక గిరిజన సంఘాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

హాజీపూర్: మండలంలోని గడ్‌పూర్‌లో కుమరం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గేడెం ప్రవీణ్, కొడుప అనిల్, గౌడే శ్రావణ్, పెంద్రం సోనేరావు, మారు, సురేశ్, జంగు, చిలుకు, జగపతిరావులు పాల్గొన్నారు.

తాండూర్ : భీం వర్ధంతిని మంగళవారం తాండూర్ మండల కేంద్రంలో ఆదివాసీల హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ నాయకులు ఘనంగా నిర్వహించారు. భీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యనిర్వహణ అధ్యక్షుడు మండిగ రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, మాజీ సర్పంచు మణికుమార్, నాయకులు బాపు, శంకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మంచిర్యాల క్రైం : మంచిర్యాల పట్టణం బాలుర హైస్కూల్‌లో కొమురంభీం సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు చిలువేరు పున్నం, వీర శంకర్, శ్రీనివాస్, శ్రీనివాస్, గాజుల ముఖేష్ గౌడ్, తిరుపతి పాల్గొన్నారు.

చెన్నూరు :చెన్నూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేసిన వీరుడు కొమురంభీం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. భీం చిత్రపటానికి ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు జేక శేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బండి రమేష్, నాయకులు చెడంక మాంతయ్య, జైలు, వినయ్, రవి, లక్ష్మీ, రాజక్క, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.





వాల్మీకి, కొమురంభీం చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్..కాసిపేటలో కుమరం భీం విగ్రహం వద్ద నివాళులు..

ఎరువులు అధిక ధరకు విక్రయిస్తే చర్యలు

బెజ్జూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎరువులను అధిగ ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయాధికారి వెంకటి అన్నారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలు, గ్రోమోర్ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ఆయా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్‌లు పరిశీలించి మాట్లాడారు. ఫర్టిలైజర్ దుకాణాల్లో ఎరువులను, పురుగుల మందులను అధిక ధరలకు విక్రయించినట్లయితే తన దృష్టికి ఈసుకు వస్తే సంబంధిత షాపుల లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. విక్రయాలకు సంబంధించిన అన్ని వివరాలను రిజిస్టర్‌లో, సంబంధిత యాప్‌లలో నమోదు చేయాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం పాపన్న పేట, గబ్బాయి శివారులో పత్తి పంటను పరిశీలించారు. ఆయన వెంట ఏవో నాగరాజు తదితరులు ఉన్నారు.

అక్రమంగా తరలిస్తున్న పశువుల పట్టివేత

చింతలమానేపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చింతలమానేపల్లి మండలం గూడెం చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీ చేపడు తుండగా మహారాష్ట్ర నుంచి హైదరాబాద్ కు వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న 26 పశువులను పట్టుకున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, కాగజ్‌నగర్ డీఎస్పీ ఆదేశానుసారం కౌటాల సీఐ పర్యవేక్షణలో మంగళవారం ఈ మేరకు షకీల్, ఇర్షాన్, అసాద్‌లను పట్టుకుని కేసు నమోదు చేశామని చెప్పారు. వ్యాన్‌ను సీజ్ చేసిన ట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

అంగన్‌వాడీల భర్తీ ఎప్పుడో..?



- జిల్లాలో 98 పోస్టులు ఖాళీ
- పలు చోట్ల ఇన్‌చార్జిలతోనే కొనసాగింపు
- అదనపు పని భారంతో సిబ్బంది అవస్థలు
- నోటిఫికేషన్ కోసం నిరుద్యోగుల ఎదురుచూపులు

రెబ్బెన, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఖాళీల భర్తీకి ప్రభుత్వం ఇంత వరకు చర్యలు తీసుకోవడం లేదు. టీచర్, ఆయా పోస్టులు భర్తీ చేయక పోవడంతో ఆయా కేంద్రాల పరిధిలోని బాలింతలు, గర్భిణులు, పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్న కేంద్రాల నిర్వహణ బాధ్యత పక్కన ఉన్న కేంద్రాల టీచర్‌కు అప్పగించడంతో వారిపై అదనపు భారం పడుతోంది. చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య అందంచేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో సరిపడా సిబ్బంది లేక అవస్థలు తప్పడం లేదు.

గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంతో పాటు శిశువులకు టీకాలు వేయడం, పోలియోను అరికట్టడంలో కీలక పాత్ర పోషించడం వంటి ప్రత్యేక కార్యక్రమాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన అంగన్వాడీ కేంద్రాల్లో టీచర్లు, ఆయా పోస్టులను ఏళ్ల తరబడి భర్తీ చేయడం లేదు. సమీపంలోని కేంద్రాల్లో పని చేస్తున్న టీచర్లకు అదనపు బాధ్యతలు అప్పగిస్తున్నారు. దీంతో అంగన్‌వాడీ టీచర్‌పై అదనపు భారం పడుతోంది. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో వందల సంఖ్యలో ఉన్న ఖాళీలతో పిల్లలు, గర్భిణులకు, బాలింతలకు నష్టం జరుగుతోంది.



జిల్లాలో 973 కేంద్రాలు..

జిల్లాలో ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, సిర్పూరు(టి), జైనూరు, వాంకిడి ప్రాజెక్టుల్లో మొత్తం 973 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ప్రతి కేంద్రానికి ఒక టీచర్, ఒక ఆయా ఉండాలి. ఆయా కేంద్రాల్లో పోస్టుల భర్తీకి ప్రభుత్వం నుంచి కచ్చితమైన ప్రకటన విడుదల కాక పోవడంతో సందిగ్ధం నెలకొంది. వందల పోస్టులు ఖాళీగా ఉండ డంతో దరఖాస్తు చేసుకునేందుకు నిరుద్యోగులు కూడా ఆశగా ఎదురుచూస్తున్నారు. జిల్లాలో జైనూరు, సిర్పూరు(యు), కెరమెరి, తిర్యాణి, లింగాపూర్ ప్రాంతాల్లో ఆదివాసీగిరిజనులు అధికంగా ఉన్నారు.

ఆయా మండలాల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో చదువుతున్న మహిళలు చాలా తక్కువ వంది ఉన్నారు. గత నిబంధనల ప్రకారం అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్, ఆయాగా పని చేయాలంటే స్థానికత ఆధారంగా తీసుకునే వారు. వివాహం అనంతరం అంగన్‌వాడీ కేంద్రం ఉన్న గ్రామానికి చెందిన వారై ఉండాలి. మారుమూల ఆదివాసీ గ్రామాల్లో చదువుకున్న మహిళలు తక్కువగా ఉండడంతో పోస్టులు భర్తీ కావడం లేదు. ఫలితంగా ఇన్‌చార్జిలతో నెట్టుకరావాల్సిన పరిస్థితి ఉంది. అంగన్‌వాడీ టీచర్‌గా పని చేయాలంటే కనీస అర్హత ఇంటర్‌తో నోటిఫికేషన్ విడుదల చేస్తారని సమాచారం. విద్యార్హత కలిగి ఏని గ్రామాల్లో భర్తీపై సంశయం నెలకొంది. అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా ఖాళీలను పరిశీలిస్తే ఆసిఫాబాద్‌లో 260 పోస్టులకు 235 మంది విధులు నిర్వహిస్తున్నారు. 25 ఖాళీలున్నాయి.

కాగజ్‌నగర్‌లో 173 పోస్టులకు 166 మంది పని చేస్తున్నారు. ఏడు పోస్టులు ఖాళీలు ఉన్నాయి. సిర్పూరు(టి)లో 5, జైనురులో 24, వాంకిడిలో 37 ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో మొత్తం 973 పోస్టులకు 875 మంది పని చేస్తుండగా, 98 పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వం నుంచి నోటిఫికేషన్ కోసం నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయాలని ప్రజలు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

నెన్నెల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): గుండ్లసోమారం గ్రామానికి చెందిన జాడి లలిత (42)చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం ఇంట్లో ఆమెకు ప్రమాదవశాత్తు నిప్పంటుకోగా తీ వ్రంగా గాయపడింది. బెల్లంపల్లిలో ప్రథమచికిత్స అందించి హైదరాబాద్‌లోని గాంధీ ఆసుప్రతికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందిందని ఎస్సై చెప్పారు. కుటుం బీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

విజిలెన్స్ అధికారుల విచారణ

సిర్పూర్(టి), అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మేజర్ గ్రామ పంచాయతీలో 2019 నుంచి 2024 వరకు జరిగిన వివిధ అభివృద్ధి పనులపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేసిన ఫిర్యాదు మేరకు మంగళవారం విజిలెన్స్ అధికారులు విచారణ జరిపారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, ప్రకృతి వనాలు, మురికి కాలువలు తదితర పనులపై సమగ్ర విచారణ జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టడం జరిగిందని నివేదికలను రాష్ట్ర కార్యాలయంలో అందజేస్తామని తెలిపారు. విజిలెన్స్ అధికారుల పేర్లను అడుగగా చెప్పడానికి నిరాకరించారు.

సివిక్ కార్మికుల నిరసన



నినాదాలు చేస్తున్న సివిక్ కాంట్రాక్టు కార్మికులు

రెబ్బెన, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సివిక్ పారిశుధ్య కాంట్రాక్టర్, సూపర్‌వైజర్‌లపై సింగరేణి యజమాన్యం చర్యలు తీసుకోవాలని మంగళవారం సివిక్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సింగరేణి యజ మాన్యం 20 సంవత్సరాలకు పైగా సివిక్ టెండర్లు పిలిచి కాంట్రాక్టర్లకు పనులు అప్పగిస్తున్నదని చెప్పారు. టెండర్‌లో మాన్ పవర్ ఒక విధంగా ఉండగా కాంట్రాక్టర్‌లు ఇష్టారీతిగా కార్మికులను నియమించుకుంటున్నారని అన్నారు. కార్మికులను బెదిరిస్తూ వంతుల వారీగా రోటేషన్ కావాలని 20, 30 సంవత్సరాల నుంచి పని చేసే సీనియర్ కాంట్రాక్టు కార్మికులను కూడా రోజుకు ఒకరిద్దరి చొప్పున విధుల్లోకి తీసుకోవడం లేద న్నారు. కార్మికుల వద్ద కాంట్రాక్టర్ డబ్బులు తీసుకొని కార్మికులపై ఒత్తిడి చేయడం, దుర్భాషలాడడం చేస్తున్నారని చెప్పారు. ఈ విషయమై డీవైజీఎంకు ఫిర్యాదు చేసినా కాంట్రాక్టర్, సూపర్‌వైజర్లకు వంత పాడడం విచారకరమన్నారు. సింగరేణి యజమాన్యం కాంట్రాక్టర్‌తో చర్చించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు బ్రహ్మానందం, ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, పోచం తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ వ్యాధితో సింగరేణి కార్మికుడి మృతి

బెల్లంపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): . పట్టణానికి చెందిన మంజిత్ కిరణ్(35) మంగళవారం కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మంజిత్ కిరణ్‌కు మూడు రోజుల క్రితం తీవ్ర చలిజ్వరం వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో చేర్చారు. వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడని కుటుంబ సభ్యులకు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. వైద్యులు పరిశీలించారు. రెండు కిడ్నీలు చెడిపోయాయని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తీసుకెళ్తున్న సమయంలో మృతి చెందాడు. మృతుడికి భార్య , కూతురు ఉన్నారు. కాసిపేట 1 గనిలో సింగరేణి కార్మికుడిగా విధులు నిర్వహించేవాడు. మృతిపట్ల తోటి కార్మికులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

దాడులకు పాల్పడిన వారిపై కేసు నమోదు

మంచిర్యాల క్రైం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం కాలేజీ రోడ్డులో ఒకరిపై ఒకరు దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసినట్లు మంచిర్యాల ఎస్‌హెచ్‌వో ప్రమోద్‌రావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 5న కాలేజీ రోడ్డులో రాంనగర్, ఎన్టీఆర్ నగర్‌కు చెందిన రాజ్‌కుమార్, నరేందర్‌కు మధ్య గొడవ జరిగింది. పది మంది పర స్పరం ఒకరిపై ఒకరు దాడికి పాల్పడ్డారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

కొనసాగుతున్న దీక్షలు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట హాస్టల్ డైలీవేజ్ కార్మికులు చేపడుతున్న సమ్మె దీక్షలు 26వ రోజుకు చేరుకున్నాయి. కుమరం భీం వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము సమ్మె చేపట్టిన 26 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. అంతకు ముందు కలెక్టరేట్ నుంచి కుమరం భీం చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కృష్ణమాచారి, ప్రభాకర్, శ్యాంరావు, కోటయ్య, శవికళ, పుష్ప, శంకర్, తిరుపి, సదాశివ్, హీరాబాయి, రమేష్, ఇందు, శివరాం, యమున, లత, బాపన్న పాల్గొన్నారు.



సిర్పూర్(టి)లో యూరియా కోసం బారులు తీరిన రైతులు

యూరియా కోసం రైతుల బారులు

సిర్పూర్(టి), అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మంగళవారం యూరియా కోసం రైతులు బారులు తీరారు. మండలంలోని హుడ్కిలి, మాకిడి, జన్కాపూర్ గ్రామాల రైతులకు యూరియా కూపన్లు పంపిణీ చేయడంతో ఉదయం నుంచే రైతులు బారులు తీరారు. కూపన్లు కొంత మందికి లభించక పోవడంతో పలువురు రైతులు నిరాశతో వెనుతిరిగి వెళ్లి పోయారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ అదను దాటిపోతున్నా సరిపడా యూరియా అందడం లేదని చెప్పారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయాధికారులు రవికుమార్, విశాల్‌లు మాట్లాడుతూ కూపన్లు, యూరియా దొరకని వారికి తిరిగి పంపిణీ చేస్తామన్నారు.

కుమరం భీంకు ఘన నివాళి



జోడేఘాట్‌లో భీం విగ్రహానికి పూలమాల వేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటీడీఏ పీవో ఖుష్బుగుప్తా



జోడేఘాట్‌లో భీం విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్పీ కాంతిలాల్ పాటిల్, భీం మనమడు సోనేరావు

కుమరం భీం వర్ధంతి సందర్భంగా మంగళవారం జోడేఘాట్‌కు మంత్రులు, అధికారులు తరలివచ్చి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కుమరం భీం పోరాటాల వల్లే ఆదివాసీలకు ప్రస్తుతం హక్కులు అందుతున్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.

- ఆసిఫాబాద్/ ఆసిఫాబాద్‌రూరల్/ కెరమెరి



జోడేఘాట్‌కు వస్తున్న మంత్రులకు స్వాగతం పలుకుతున్న ఉత్సవ కమిటీ సభ్యులు



జోడేఘాట్‌లో భీం విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న మంత్రి లక్ష్మణ్‌కుమార్



నివాళులు అర్పిస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

సింగరేణి సమాచారం

గోలేటి క్రీడలకు పుట్టినిల్లు



చెస్ పోటీలను ప్రారంభిస్తున్న జీఎం విజయభాస్కర్‌రెడ్డి

రెబ్బెన, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులున్న గోలేటి గ్రామం క్రీడలకు పుట్టినిల్లు అని జీఎం ఎం.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. గోలేటి సీఈఆర్ క్లబ్ ఆవరణలో మంగళవారం 92వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా కంపెనీ స్థాయి కార్యం, చెస్ పోటీలను ప్రారంబించారు. ఒలంపిక్ పతాకాన్ని ఆవిష్కరించి కోల్ ఇండియా స్థాయిలో పతకాలు సాధించిన ఉద్యోగ క్రీడాకారులన అభినందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు తిరుపతి, ఎస్ఓటు జీఎం రాజమల్లు, డీజీఎం ఉజ్వల్‌కుమార్ బెహార్, పర్సనల్ డిపార్టుమెంట్ హెచ్ఓడీ ఎం శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్, సీనియర్ స్పోర్ట్స్ సూపర్‌వైజర్ జాన్ వెస్లీ, స్పోర్ట్స్ సూపర్‌వైజర్ అశోక్, కో ఆర్డినేటర్ అన్వేష్, జనరల్ క్యాప్టెన్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు .

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): జీఎం కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన వాల్మీకి జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం విజయభాస్కర్‌రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాస్, ఎస్ఓటు జీఎం రాజమల్లు, ఏరియా ఇంజనీర్ కృష్ణమూర్తి, డీజీఎం ఉజ్వల్‌కుమార్ బెహారా, పర్సనల్ డిపారుట్మెంట్ హెచ్ఓడీఎం శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు సాధిస్తాం

మందమర్రిటౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో కార్మికుల సమస్యల సాధనతో పాటు హక్కులే ధ్యేయంగా తమ యూనియన్ పని చేస్తుందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజిరెడ్డి అన్నారు. మందమర్రిలోని రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం నిర్వహించిన గేటు మీటింగ్‌లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. సింగరేణిలో ఎన్నో హామీలు ఇచ్చి గుర్తింపు సంఘంగా గెలిచిన ఏఐటీయూసీ, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ కార్మికులకు, ఉద్యోగులకు ఒరగబెట్టిందేమిలేదని విమర్శించారు. తాము గెలిస్తే వెంటనే సింగరేణిలో ఉద్యోగుల మారుపేర్లు మార్పిస్తామని, సొంతింటి కళ నెరవేరుస్తామని, స్పెర్క్స్‌పై ఇన్‌కంటాక్స్ యాజమాన్యమే చెల్లించేలా ఒత్తిడి తెస్తామని ప్రత్యేక హామీలిచ్చి గెలిచారని అన్నారు. అనంతరం గుర్తింపు సంఘం ఏ ఒక్కహామిని నెరవేర్చలేదని విమర్శించారు. సమస్యలపై వినతిపత్రాలు సమర్పించడం ఉద్యోగులను తప్పుతోవ పట్టించడంతో పాటు వారి ఎత్తుగడలో ఒక భాగమన్నారు. తమ ప్రభుత్వమే అధికారంలో ఉందని పదే పదే చెబుతున్న ఐఎన్‌టీయూసీ ఏ ఒక్క హక్కును సాధించలేదని మండిపడ్డారు. ఇటీవల లాభాలవాటాలో కూడా ఉద్యో గులకు తీరని నష్టం వాటిల్లిందని అన్నారు. 432కోట్లు కొత్త గనుల పేరిట కోత విధించారని కొత్త గనులు ఎప్పుడు తెరిపిస్తారని అన్నారు. కొత్తగనుల లేకపోగా ఉన్నగనులు మూతపడే దశలో ఉన్నాయని చెప్పారు. రానున్న రోజుల్లో సింగరేణిలో ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లే అవకాశాలు లేకపోలేదన్నారు. సింగరేణి ఏరియా ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తామని, ఖాళీలను బర్తీ చేయిస్తామని ఎన్నో సార్లు చెప్పినటువంటి గుర్తింపు ప్రాతినిధ్య సంఘం నాయకులు ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడం లేదని ఆరోపించారు. ఉద్యోగులకు అసలు కార్పొరేట్ వైద్యం అందడం లేదని అన్నారు. గనుల, డిపార్ట్‌మెంట్లులో అనుకోని ప్రమాదాలు జరిగితే కార్మికులను కరీంనగర్, హైదరాబాద్‌కు తరలిస్తున్నారని తెలిపారు. సమస్యలపై తమ యూనియన్ ప్రగతిశీల పోరాటాలకు సిద్ధమవుతుందని అన్నారు. కార్మకుల హక్కులు సాధిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సీఐటీ యూలో చేరగా వారికి కండువా వేసి ఆహ్వానించారు.



మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజిరెడ్డి

పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వకపోవడం సరికాదు

శ్రీరాంపూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల కోడ్ పేరుతో పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వకపోవడం సరికాదని హెచ్ఎంఎస్ సింగరేణి విభాగం అధ్యక్షుడు తిప్పారపు సారయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఎంజీటీ పరీక్షలో అర్హత సాధించిన ఉద్యోగులను ఆర్డర్లు ఇస్తామని కొత్తగూడెం ప్రధాన కార్యాలయానికి పిలిచి ఎన్నికల కోడ్ ఉందని వెనక్కి పంపారని పేర్కొన్నారు. అలాగే మెడికల్ ఇన్వ్యాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు ఇంటర్వ్యూలు, వైద్య పరీక్షలు నిర్వహించి 70 మందికి ఏడు నెలలుగా ఎంవీటీసీ ట్రైనింగ్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని తెలిపారు. 2024 అక్టోబరు నుంచి 2025 అక్టోబరు వరకు సుమారు 600 మంది అంతర్గత బదిలీలకు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. యాజమాన్యం నిర్లక్ష్యంతో కీలకమైన పనులు పెండిం గ్‌లో పడుతున్నాయని తెలిపారు. సీఎండీ స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

వృత్తి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

శ్రీరాంపూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ పొందేందుకు మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్ అనిల్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. సింగరేణి ఉద్యోగుల డిపెండెంట్లు, మాజీ ఉద్యోగుల డిపెండెంట్లు, భూ నిర్వాసితుల కుటుంబాలకు చెందిన మహిళలకు టైలరింగ్, మగ్గంవర్క్స్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, క్లాత్/జ్యూట్/బంజారా బ్యాగ్స్ తయారీ, కంప్యూటర్ (డీసీఏ) వృత్తి విద్యా కోర్సులు అందిస్తున్నామని పేర్కొన్నా రు. ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్లు, కులం సర్టిఫికెట్, రెండు ఫొటోలతో పాటు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారంను 15వ తేదీలోగా జీఎం కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

రెబ్బెన, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని సహకార సంఘం పాలక వర్గంపై కాంగ్రెస్ పార్టీ చేసిన అభియోగాన్ని హైకోర్టు కొట్టి పాలక వర్గాన్ని యథావిధిగా కొనసాగించడానికి అనుమతులు ఇవ్వడంతో మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పాలక చైర్మన్, వైస్ చైర్మన్, కార్యవర్గ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో చైర్మన్ సంజీవ్, వైస్ చైర్మన్ మహేష్‌గౌడ్, సభ్యులు మల్లయ్య, శంకర్, లక్ష్మి, చంద్రు నాయక్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తపాలా బీమాను సద్వినియోగం చేసుకోవాలి

బెజ్జూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం చేపట్టే తపాల బీమాను సద్వినియోగం చేసుకోవాలని కాగజ్‌నగర్ ఐపీవో సతీష్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం తపాలా బీమాపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.565తో రూ.10లక్షల ప్రమాద బీమా, రూ.342తో రెండు లక్షల సాధారణ బీమా ఉంటుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాగజ్‌నగర్ ఐపీవో సతీష్ సూచించారు. కార్యక్రమంలో ఐపీపీ మేనేజర్ సాగర్, మెయిల్ ఓవర్ సెల్ గణేష్‌చారి, బీపీఎంలు చంద్రశేఖర్, ఓం ప్రకాష్, మౌలాలీ నితీ న్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

కోటపల్లి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సూపాక గ్రామానికి చెందిన తాజామాజీ ఉపసర్పంచు గట్టు వెంకటమ్మ, ఆమె భర్త బాపులు మంగళవారం బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ దుర్గం అశోక్ ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీజేపీలో చేరినట్లు వెంకటమ్మ, బాపులు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షురాలు పెద్దింటి స్వప్నపున్నంచంద్, నాయకులు మంత్రి రామయ్య, గట్టు బాపు, మహేష్, సమ్మయ్య, రవీందర్ పాల్గొన్నారు.

బీరువా అందజేత

చెన్నూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు పట్టణానికి చెందిన రిటైర్డు హెచ్ఎం పులి సురేఖ మండలంలోని కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంగళవారం బీరువాను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎంపీ పట్వర్ధన్, వైస్‌ప్రిన్సిపల్ కిశోర్ కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగులకు రిజర్వేషన్లు అమలు చేయాలి

మంచిర్యాల క్రైం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి) : బీసీ ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు కళ్లకు నల్ల రిబ్బన్‌లు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ దేశ జనాభాలో 60 శాతం బీసీలు ఉంటే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు కేవలం 15 శాతం మాత్రమే, రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 9 శాతం మాత్రమే రిజర్వేషన్ కల్పించడం అమానుషమన్నారు. నాయకులు శ్రీనివాస్, మదుసూదన్, నెన్నెల నర్సయ్య, వెంకన్న, పాల్గొన్నారు.

కుమరం భీం పోరాటం స్ఫూర్తిదాయకం

జైనూర్/సిర్పూర్(యు), అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం పోరాటం స్ఫూర్తిదాయకమని మాజీ ఎంపీపీ ఆత్రం భగ్వంత్‌రావ్ ఆదివాసీలు హక్కుల కోసం ప్రాణ త్యాగం చేసిన అడవి బిడ్డ కుమరం భీం వర్ధంతిని మంగళవారం ఆదివాసీలు ఘనంగా నిర్వహించారు. కుమరం భీం విగ్రహం, చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు ఆర్పించారు. జైనూరు మండలంలోని పవర్‌గూడ, జంగాం, డబోలి, మార్లవాయి, సిర్పూర్(యు) తదితన గ్రామాల్లో ఆదివాసీలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీపీ ఆత్రం భగ్వంత్‌రావ్ మాట్లాడారు. కార్యక్రమంలో కుమరం భీంరావ్, ఆనంద్‌రావ్, గ్రామస్థులు అనక రాంజీ, పటేల్ గంగారాం, కనక భీంరావ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ గేడాం లక్ష్మణ్, అన్నారావ్ పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): కుమరం భీం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాంతయ్య అన్నారు. మండల కేంద్రం లోని భీం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలోని కుమరం భీం విగ్రహం వద్ద బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు విశ్వనాథ్, నాందేవ్, నవీన్, సలీం ఉన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణం విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. విశ్రాంత ఉద్యోగులు సంఘం అధ్యక్షుడు జయదేవ అబ్రహం, కార్యదర్శి శివప్రసాద్ పాల్గొన్నారు.

కొనాలంటే బంగారమే



దినదినం పెరుగుతున్న పసిడి ధరలు

ఆందోళనలో మధ్య తరగతి ప్రజలు

పెళ్లిల సమయంలో పెరగనున్న భారం

బెల్లంపల్లి, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): బంగారం భగ భగ మండుతున్నది. సామాన్యుడికి అందనంత స్థాయిలో దూసుకెళ్తోంది. దినదినం పెరుడుతున్న బంగారం ధరలతో మధ్యతరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రస్తుతం మంచి ముహూర్తాలు ఉన్న నేపథ్యంలో పెళ్లిలకు పలువురు ముహూర్తాలు పెట్టుకుంటున్నారు. వివాహమంటేనే కట్నకానుకలతో పాటు బంగారు ఆభరణాలు అత్యంత ప్రాధాన్యమే. మహిళల కోసం తమ తాహతుకు తగ్గట్టు బంగారం కొనుగోలు చేస్తుంటారు. పెళ్లి కుమార్తె ధరించే నగలపై అమిత దృష్టి ఉంటుంది. అయితే ఈ క్రమంలో ప్రస్తుతం ఆడపిల్ల పెళ్లిలు చేసే తల్లిదండ్రులకు బంగారం బెంగ పట్టుకుంది.

రోజు రోజుకూ పెరుగుతున్న ధరలు...

ఇటీవల కాలంలో బంగారం ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఈ ఏడాది మొదటిలో పది గ్రాముల బంగారం ధర రూ.78,500 ఉండగా ప్రస్తుతం (పది గ్రాములకు) ఒకలక్షా 25వేలు దాటింది. గడిచిన పది నెలల్లో పది గ్రాముల బంగారం ధర దాదాపు 40వేలు పెరిగింది. పసిడి ధరలు ఒక్కసారిగా ఈ స్థాయికి చేరడంతో ధరల ప్రభావం సాధారణ ప్రజలపై పడుతోంది. అలాగే బంగారంతో పాటు వెండి ధరలు కూడ భారీగా పెరుగుతున్నాయి. కిలోవెండి ధర లక్షల రూపాయల వరకు పలుకుతోంది. బంగారం, వెండి ధరలు గడి చిన పదేళ్ల కాలంలో సుమారు మూడు రెట్లు పెరిగింది.

సామాన్యుల విలవిల..

ప్రస్తుతం మంచి ముహూర్తాలు ఉన్న నేపథ్యంలో పెళ్లిలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో పెరిగిన బంగారం ధరలతో సామాన్య మధ్య తరగతి కుటుంబాలు ఆందోళనతో పాటు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. పెళ్లిలో నవ వధువుతో పాటు కుటుంబ సభ్యులకు సైతం కొత్త ఆభరణాలు కొనుగోలు చేయాల్సిన సంప్రదాయం ఉంది. మరి ఈ పరిస్థితుల్లో మహిళలకు, పెళ్లి కుమార్తెకు బంగారు నగలు చేయించాలంటే తల్లిదండ్రులకు తలకు మించిన భారమే. మధ్య తరగతి కుటుంబాలు పెళ్లిలకు కనీసం పది తులాల ఆభరణాలను కొనుగోలు చేసుకుంటారు. అంటే ప్రస్థుత ధరలతో పోల్చుకుంటే వీటి ధర సుమారు రూ. 12లక్షలు దాటుతోంది. ఈ క్రమంలో సామాన్యులు అంత భారం మోయలేని వారు 5తులాలకే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన చెందుతున్నారు.

మరికొందరు పండుగల సమయంలో కుటుంబ వేడు కలకు బంగారు ఆభరణాలు కొనుగోలు చేయాలంటే వెనుకంజ వేస్తున్నారు. ఇంకొందరు పూత పూసిన ఆభరణాలను కొనుగోలు, ఇంకొందరు వన్‌గ్రాం గోల్డ్ నగలను కొనుగోలు చేస్తూ సరిపెట్టుకుంటున్నారు. పెరిగిన ధరల ప్రభావంతో వెనుకంజ వేస్తున్నారని బంగారు దుకాణాల వ్యాపారస్తులు పేర్కొం టున్నారు.

ఈనెల 13 వరకు శుభముహూర్తాలు

పురోహితులు మల్లోజుల రవి శర్మ



అక్టోబరులో మంచి ముహూర్తాలు ఉన్న నేపథ్యంలో పెళ్లిలు, గృహ ప్రవేశాలు జరుగనున్నాయని స్థానిక పురోహితులు మల్లోజుల రవి శర్మ తెలిపారు. ఈనెల 2 నుంచి వచ్చే 13వరకు శుభ ముహూర్తాలు ఉన్న నేపథ్యంలో పెళ్లి ముహూర్తాలు పెట్టుకుంటున్నారు.

ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి

కిషన్‌రావు, బంగారం షాపు యజమాని



బంగారం ధరలు రోజు రోజుకు పెరుగుతూ లక్ష రూపాయలు దాటిపోయింది. పది గ్రాముల బంగారం ధర ఈ ఏడాది జనవరిలో రూ.78,500 ఉండగ ప్రస్తుతం ఒకలక్ష 20వేల వరకు చేరుకుంది. గత పదేళ్లలో బంగారం ధరలు పెరుగుతూ వస్తుండడం అందరికి ఆశ్చర్యానికి గురి చేస్తుంది. వెండి సైతం కిలోకు రూ.1లక్ష దాటింది. ప్రస్తుతం పెళ్లిల సీజన్ కావడంతో బంగారం కొనుగోళ్ల చేయాలంటే వధువు తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు తల్లిదండ్రులు తమ కూతురుకు 20తులాలతో ఆభరణాలు చేయిద్దామనుకున్నవారు పది నుంచి 15తులాలకే పరిమితమవుతున్నారు. పెరిగిన ధరలతో బంగారం కొనుగోళ్ల సైతం నెమ్మదించాయి.



గాడి తప్పిన పంచాయతీ పాలనపై మహిళల నిరసన



ముత్యంపల్లి రోడ్డుపై ఆందోళన చేస్తున్న మహిళలు

కాసిపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముత్యంపల్లి గ్రామపంచాయతీలో పాలన గాడి తప్పడాన్ని నిరసిస్తూ మంగళవారం స్థానిక మహిళలు ఆందోళన చేపట్టారు. మహిళలు డ్రైనేజీలో పూడిక తీశారు. ఈసందర్భంగా స్థానిక మహిళ సౌందర్య మాట్లాడుతూ తెలంగాణలో భక్తి శ్రద్దలతో జరుపుకునే పండగ బతుకమ్మ పండగ అని వీధి దీపాలు లేకపోవడంతో చీకట్లోనే పండగను జరుపుకున్నామన్నారు. అలాగే డ్రైనేజీల్లో పూడిక పేరుకుపోయి చెత్తా చెదారంతో నిండిపోయిందని, దీంతో కురుస్తున్న వర్షాలతో మురుగునీరు ఇళ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక ప్రజల రోగాల బారిన పడుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయం సంబంధిత అధికారులు, కార్యదర్శికి చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేకుంటే ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు లక్ష్మీ, చిన్నక్క, రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

తపస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

మంచిర్యాల క్రైం, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని తపస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, బగ్గని రవికుమార్ అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) నాయకులు రాజస్తాన్ రాజదాని జైపూర్‌లో జరిగిన జాతీయ మహా సభల్లో వీరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని అన్నారు. టెట్ సమస్యను పరిష్కరించాలని, పీఎస్‌హెచ్ఎం పదోన్నతికి బీఈడీ అర్హతతో పని చేస్తున్న ఎస్‌జీటీ ఉపాధ్యాయులను కూడా పరిగణలోకి తీసుకోవాలన్నారు అటల్ పెన్షన్ విధానం అమలు చేయాలని, దేశంలోని ప్రతీ పాఠశాలలో ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, అశోక్ పాల్గొన్నారు.

పంట నష్టం చెల్లించేదెప్పుడో...?

(5వ పేజీ తరువాయి)

పరిశీలించేందకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 28న చేపట్టిన రాష్ట్ర వ్యాప్త ఏరియల్ సర్వేలో భాగంగా ఎల్లంపల్లి ప్రాజెక్టును సందర్శించారు. అక్కడ అధికారులతో మాట్లాడుతూ జరిగిన నష్టాన్ని అంచనా వేసి రిపోర్టును తక్షణమే ప్రభుత్వానికి అందజేయాలని సీఎం ఆదేశించారు. స్వయంగా సీఎం ఆదేశించడంతో అధికారులు ఉరుకులు, పరుగుల మీద నష్టం అంచనా వేసి, నివేదికను ప్రభుత్వానికి అందజేయగా, పరిహారం అందుతుందేమోనని రైతులు ఆశపడ్డారు. అయితే సీఎం హామీ ఇచ్చి 40 రోజులు గడుస్తున్నా రైతులకు నష్ట పరిహారం అందకపోవడం గమనార్హం.

స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే పై చేయి

జాన్సన్ నాయక్

జన్నారం, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్‌దే పై చేయి ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సమన్వయంతో పని చేసి ముందుకెళ్లాలని ప్రతి పంచాయతీలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా అందించడంలో విఫలమైందని రైతులను పట్టించుకోలేదని అన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు రాజారాం రెడ్డి, చంద్రశేఖర్, భూమేశ్, సుశీల, జనార్ధన్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఖానాపూర్ ఇన్‌చార్జి జాన్సన్ నాయక్

కోడ్ కూసినా..కనిపించదా



కొండాపూర్ హోర్డింగ్‌కు దర్శనమిస్తున్న అధికార పార్టీ నాయకుల ఫ్లెక్సీ

కాసిపేట, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల కోడ్ కూసి వారం రోజులు అవుతున్నా అధికార పార్టీ నాయకుల ఫ్లెక్సీలు మాత్రం అలాగే దర్శనమిస్తున్నాయి. నిబంధనల మేరకు ఎన్నికలు జరిగే అన్ని గ్రామ పంచాయతీలు, మండల ప్రజాపరిషత్‌లు, జిల్లాప్రజాపరిషత్‌లకు, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ ప్రవర్తన నియమావళి (కోడ్) వర్తిస్తుందని రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టంగా పేర్కొంది. మండలంలోని కొండాపూర్ యాప వద్ద ఉన్న హోర్డింగ్‌లో మాత్రం అధికార పార్టీ నాయకులు దర్జాగా ఫ్లెక్సీలు కట్టి తొలగించకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్‌ఫొటోలను బహిరంగంగా ప్రదర్శిస్తూ ఎన్నికల కోడ్‌ను అతిక్రమించారు. దీనిపై చర్యలు తీసుకోవాలని వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోరుతున్నారు.

వృత్తి విద్యా కోర్సులతో ఉపాధి అవకాశాలు



ప్రిన్సిపాల్‌ను వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

జన్నారం, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): ఆధునిక సాంకేతిక విద్యద్వారా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రాన్ని ఆకస్మి కంగా సందర్శించారు. రిజిష్టర్లను పరిశీలించి విద్యార్థులకు అందించే కోర్సుల గురించి అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు వృత్తి విద్యా విద్యా కోర్సుల ద్వారా అభ్యర్థులకు స్వయం ఉపాధి కలుగుతుందన్నారు. యువత ఆసక్తి చూపే విధంగా అవగాహన కల్పించాలని సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని పరిశీలించారు. జరుగుతున్న నిర్మిస్తున్న అదనపు గదుల నిర్మాణాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుంగా భోజనం అందించడమే కాకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు ఉన్నారు.

రాష్ట్రంలో రాబోయేది బహుజనుల రాజ్యమే

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం



మాట్లాడుతున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్

మందమర్రిటౌన్, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రాబోయేది దళిత బహుజనుల రాజ్యమే అని ఆ దిశగా దళిత, గిరిజన, మైనార్టీ బీసీలంతా ఇప్పటి నుంచే ఏకం కావాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం మందమర్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినా సత్తాచాటడం కాయమని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో దృష్టిలో పెట్టుకొని పార్టీ బలోపేతం కోసం కమిటీలు పూర్తి చేసుకున్నామని తెలిపారు. బీఎస్పీ నాయకులు గాజుల శంకర్, ఎస్‌కే రహీంలు పాల్గొన్నారు.

మందమర్రి గెజిటెడ్ అధికారి ఉద్యోగ విరమణ

మందమర్రిటౌన్, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ నీటి పారుదలశాఖ విభాగంలో ఇంజనీర్‌గా పని చేసిన పట్టణంలోని ఊరు మందమర్రికి చెందిన జాగేటి పోచం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా స్థానిక సాయిమిత్ర ఫంక్షన్‌హాల్‌లో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలోనే పలు ఏరియాల్లో, మండలాల్లో పని చేసి పని చేసి ప్రజల మన్ననలను పొందారు. 32 సంవత్సరాల పాటు నీతి, నిజాయితీతో విధులు నిర్వహించిన ఆయనను పలువురు సన్మానించారు.

ఐక్యరాజ్య సమితి సమావేశాలకు పెద్దపల్లి ఎంపీకి ఆహ్వానం



ఎంపీ వంశీ

మందమర్రిటౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణకు ఐక్యరాజ్య సమితి (యునైటెడ్ నేషన్) సర్వసభ్య సమావేశాలకు హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ సమావేశాల్లో ప్రధానంగా దేశ అభివృద్ధి, సమానత్వం, సామాజిక న్యాయం వంటి వాటిపై చర్చించనున్నారు. ప్రపంచ స్థాయి అభివృద్ధి కార్యక్రమాలు, విద్య, ఉపాధి అవకాశాల పెంపు వంటివాటిపై ఈ సమావేశాల్లో ప్రస్తావించనున్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఈ అరుదైన అవకాశం తనకు దక్కడం ఆ నందంగా ఉందన్నారు. దేశ ప్రగతి, ప్రజల అభ్యున్నతికి చేపడుతున్న కార్యక్రమాలతో పాటు తదితర విషయాలను ప్రస్తావిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీని పలువురు అభినందించారు.

నిలిచిన వరద నీరు.. పట్టించుకునేవారు లేరు

హాజీపూర్, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): హాజీపూర్ మండల కేంద్రంలోని 9వ వార్డులో వర్షాకాలం వచ్చిందంటే చాలు వరద, మురుగునీరు ఇండ్లలోకి వచ్చి చేరుతుంది. రోడ్లను జలదిగ్బంధం చేస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. వర్షాకాలం మొదలైనప్పటి నుంచి వార్డులో మురుగునీరు వచ్చి చేరుతున్నా కాని రోడ్లు మూసుకపోయిన కాని స్థాయినిక పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాథుడే కరువయ్యాడంటున్నారు. ఈ విషయమై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

కరాటేలో విద్యార్థి ప్రతిభ



సాయి బ్రహ్మేశ్వర్

నస్పూర్, అక్టోంబరు 7 (ఆంధ్రజ్యోతి) : చెన్నైలోని తాంబరం కాలేజ్‌లో ఇటీవల నిర్వహించిన వరల్డ్ కరాటే మార్షల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గిన్నీస్ వరల్డ్ రికార్డు పోటీలో నస్పూర్ విద్యార్థి సాయి బ్రహ్మేశ్వర్ పాల్గొని ప్రతిభ కనబర్చాడు. ఈ పోటీలలో వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 872 మంది హాజరైయ్యారు. సాయి బ్రహ్మేశ్వర్ కరీంనగర్ లోని శ్రీ చైతన్య డిఫెన్స్ కాలేజ్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతున్నారు. సాయి బ్రహ్మేశ్వర్‌కు అధికారికంగా ధృవ పత్రం లండర్ నుంచి అందించనున్నట్లు నిర్వాహకులు చెప్పినట్లు క్రీడాకారుడి తండ్రి వేణు గోపాల్ తెలిపారు. కరాటే లో ప్రతిభ చూపిన సాయి బ్రహ్మేశ్వర్ కు పలువురు అభినందనలు తెలిపారు.

పారిశుధ్యంపై సింగరేణి నిర్లక్ష్యం

శ్రీరాంపూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి) : కార్మిక క్వార్టర్లు, కాలనీల్లో పారిశుధ్యంపై సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్య క్షుడు బండి రమేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నస్పూర్‌కాలనీ, నాగార్జునకాలనీ, గోదావరి కాలనీలలో చెత్తకుండీలు, డ్రైనేజీలు నిండి పోతున్నాయన్నారు. ఫలితంగా ఆయా కాలనీలలో దుర్గంధం వెదజల్లుతోందన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. అలాగే క్వార్టర్ల మరమ్మతుల గురించి ఎన్నిమార్లు సివిల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు.

జీఎం వెంటనే స్పందించి చెత్తకుండీలు, డ్రైనేజీలు శుభ్రం చేయించాలని, క్వార్టర్లకు మరమ్మతులు చేయించి, ఆధునీకరించాలని కోరారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం

జన్నారం, అక్టోబరు7 (ఆంధ్రజ్యోతి): రోటిగూడ గ్రామానికి చెందిన గల్ఫ్‌కార్మికుడు పులిశెట్టి నగేశ్ కూతురు అశ్రుత ఎంబీబీఎస్‌లో సీటు సాధించడంతో రోటిగూడ గల్ఫ్ కార్మికుల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో అశ్రుతను ఘనంగా సన్మానించారు. తండ్రి గల్ఫ్‌లో కార్మికుడిగా ఉన్నప్పటికీ కష్టపడి చదివి సీటు సాధించడం హర్షనీయమని గల్ఫ్ కార్మికుడు గోపాల్ అన్నారు. గల్ఫ్‌కార్మిక సభ్యులు రాజిరెడ్డి, శ్రీనివాస్, భూమరెడ్డి పాల్గొన్నారు.

వాల్మీకి జీవితం నేటి సమాజానికి ఆదర్శం

ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

దండేపల్లి, అక్టోబరు 7(ఆంధ్రజ్యోతి): మహర్షి వాల్మీకి జీవితం నేటి సమాజానికి ఆదర్శమని దండేపల్లి వాల్మీకి బోయ సంఘం నాయకులు బొమ్మెన లక్ష్మిరాజం, మల్లేష్‌లు అన్నారు. దండేపల్లిలో వాల్మీకిబోయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వాల్మీకి మహర్షి బోయ సంఘం నాయకులు బొమ్మెన గంగాధర్, మహేష్, సత్యం పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ : సంస్కృత భాషకు ఆదికవి వాల్మీకి అని శ్రీరాంపూర్ ఏరియా జీఎం ఎం. శ్రీనివాస్ అన్నారు. వాల్మీకి జయంతి సందర్భంగా జీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వాల్మీకి శ్లోకమనే ప్రక్రియను కనుగొన్నాడన్నా రు. ఆదిత్య హృదయం అనే సూర్యస్తుతిని, కౌసల్యా, సుప్రజా, రామ అనే సుప్రభాతాన్ని రాశారని, కృషితో మహా పురుషులుగా ఎదగవచ్చని ఆయన నిరూపించారన్నారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, అధికారుల సంఘం ఏరియ కార్యదర్శి మల్లయ్య, ఏజీఎం (ఫైనాన్స్) బీభత్స, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, ఎస్టేట్స్ అధిఖరులు వరలక్ష్మీ, మహేష్, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ ఎం. రాజేశ్, సీనియర్ పీవో కాంతారావు, అకౌంట్స్ అధికారి పద్మ, సివిల్ ఇంజనీర్ భరత్ భూషన్ పాల్గొన్నారు.

నెన్నెల : మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలను బోయ కులస్థులు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక గంగాధర దేవాలయంలో వాల్మీకి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు చేశారు. పార్టీలకు అతీతంగా బోయ కులస్థులు ఏకమై హక్కుల సాధన కోసం పోరాడాలని కుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. సంఘం నాయకులు రాజు, ముస్కె రామ్-లక్ష్మణ్, చిన్నన్న, బండి రాకేష్, బానేష్, రాజు, శ్రీశైలం, సాయి, వెంకటేష్ అంజీ పాల్గొన్నారు.

హాజీపూర్: మండలంలోని గుడిపేట 13వ ప్రత్యేక పోలీసు బెటాలియన్‌లో మంగళవారం వాల్మీకి రుషి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ పి. రాములు వాల్మీకి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు ఆర్పించారు. అసిస్టెంట్ కమాండెంట్ కాళిదాసు, బాలయ్య, ఆర్ఐలు పాల్గొన్నారు.

కన్నెపల్లి : కన్నెపల్లిలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను వాల్మీకి బోయ సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు వెంకటి, ఉపాధ్యక్షుడు నారాయణ, పాల్గొన్నారు.

మందమర్రిటౌన్ : వాల్మీకి చరిత్ర చాలా గొప్పదని మందమర్రి జీఎం రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను జీఎం కార్యాలయంలో నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్‌వోటూ జీఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, అధికారులు ఆసిఫ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

● మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో మహర్షి వాల్మీకి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ రాజలింగు వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాయణం రాసి ప్రజలందరికి దాని గొప్పతనాన్ని చెప్పి కవి వ్యక్తి వాల్మీకి అని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జైపూర్ : జైపూర్‌లోని ఎస్టీపీపీలో మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్టీపీపీ అధికారులు నరసింహారావు, మదన్ మోహన్, మురళీధర్, అజజుల్లాఖాన్, కిరణ్‌బాబు, ఏఐటీయూసీ పిట్‌సెక్రటరీ సత్యనారాయణ, సీఎంవోఏఐ బ్రాంచ్ సెక్రటరీ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.







మందమర్రిలో వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేస్తున్న మున్సిపల్ కమిషనర్ రాజలింగు... ఎస్టీపీపీలో నివాళులర్పిస్తున్న అధికారులు.. దండేపల్లి బోయ సంఘం నాయకులు

పోస్టర్ల ఆవిష్కరణ

వాంకిడి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): చంద్రాపూర్‌లోని అంబేద్కర్ కల్చరల్ హాల్‌లో ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే సమతా సైనిక్ దళ్ రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరం పోస్టర్లను మంగళవారం భారతీయ బౌద్ధ మహాసభ అధ్యక్షుడు అశోక్ కోరారు. సమతా సైనిక్ దళ్ శిక్షణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ సభ్యులు దిలీప్, చంద్రహాస్ మూన్, సందీప్, దుర్గాజీ, విజయ్, జయరాం, రోషన్, శ్యాంరావు, రాజేశ్వర్, పాండుజీ తదితరులు పాల్గొన్నారు.

తరలివచ్చి.. నివాళులు అర్పించి

- ఘనంగా కుమరం భీం వర్ధంతి

- జన సంద్రంగా మారిన జోడేఘాట్
- వేలాదిగా తరలి వచ్చిన గిరిజనులు
- భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మంత్రులు లక్ష్మణ్‌కుమార్, జూపల్లి కృష్ణారావు
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు





జోడేఘాట్‌లో భీం విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు



భీం సమాధి వద్ద కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఎస్పీ, భీం మనుమడు సోనేరావు పూజలు

ఆసిఫాబాద్/ ఆసిఫాబాద్ రూరల్/ కెరమెరి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జల్ జంగల్ జమీన్ కోసం, ఆదివాసి హక్కుల సాధన కోసం పోరాడి అసువులు బాసిన పోరాట వీరుడు ఆదివాసీల ఆరాధ్యదైవం కుమరం భీం వర్ధంతి సందర్భంగా మంగళవారం జోడేఘాట్‌కు మంత్రులు, అధికారులు తరలి వచ్చి నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం కుమరం భీం వర్ధంతిని రాష్ట్ర పండు గగా గుర్తించింది. ఈ మేరకు అధికారికంగా వర్ధంతి ఉత్సవాలను చేపట్టడంతో జోడేఘాట్‌కు వేలాదిగా గిరిజనులు తరలి వచ్చారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఉత్సవాలను సాదాసీదాగా నిర్వహించారు. కుమరం భీం వర్ధంతి ఉత్సవాలకు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఎన్నికల కోడ్ వల్ల ప్రజాదర్బార్‌ను రద్దు చేశారు. దీంతో ఎవరికి వారే భీంకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గిరిజన సంక్షేమశాఖ మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధియే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఆదివాసీల అభివృద్ధి కోసం రూ. 740 కోట్లు గత పక్షం రోజుల క్రితం విడుదల చేసినట్లు తెలిపారు. భీం పోరాటం అందరికి అదర్శమన్నారు. అయన పోరాటాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం భీం వర్ధంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించిందన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో సాధారణంగా నిర్వహించామని చెప్పారు. ఆశ్రమ పాఠశాలల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ కోసం అనాటి నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కుమరం భీం గొప్ప వ్యక్తి అని కొనియడారు. అనాటి నినాదమైన జల్ జంగల్ జమీన్ నేటికి కొనసాగుతుందన్నారు. చదువు, పోరా డు, సాధించు అనే అంబేద్కర్ నినాదాన్ని తీసుకున్న కుమరంభీం నేడు చరిత్రంలో చిరస్థాయిగా నిలిచిపోయాడని కొనియడారు. ఆదివాసీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. అంతకు ముందు అధికారికంగా భీం వర్ధంతి ఉత్సవాలను గిరిజన సంప్రదాయ రీతిలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా, ఎస్పీ కాంతిలాల్ పాటిల్, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, డీఎఫ్‌వో నీరజ్‌కుమార్, ఏఎస్పీ చిత్తరంజన్, భీం మనుమడు సోనేరావు కుటుంబ సభ్యులతో కలిసి గిరిజన సంప్రదాయ రీతిలో జెండాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి భీం సమాధి వద్ద, భీం విగ్ర హానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా భీం మనుమడు సోనేరావు కు టుంబ సభ్యులకు సంప్ర దాయబద్ధంగా నూతన వస్త్రాలను అందజేశారు. అలాగే ఎన్నికల కోడ్ నేపథ్యంలో అయా పార్టీల ప్రజాప్రతినిదులు, నాయకులు వేర్వే రుగా భీంకు నివాళులర్పిం చారు. ఈ సంద ర్భంగా ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్సీ దండె విఠల్, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, వెడ్మ బొజ్జు, పాల్వాయి హరీష్‌బాబులతో పాటు మాజీ ఎంపి సోయం బాబురావు, మాజీ ఎమ్మెల్యేలు అత్రం సక్కు, కోనేరు కోనప్ప, డీసీసీ అధ్య క్షుడు విశ్వప్రసాద్‌రావు, ఆసిఫాబాద్ నియో జకవర్గ ఇన్‌చార్జి శ్యాంనాయక్, మాజీ జడ్పీ ఛైర్మన్ సిడాం గణపతి, టీపీసీసీ ఉపాధ్యక్షు రాలు సుగుణ, వన్‌నేషన్ వన్ ఎలక్షన్ జిల్లా కన్వీనర్ అరిగెల నాగేశ్వర్‌రావు, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు కొట్నాక విజయ్, తుడుందెబ్బ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు బుర్స పోచయ్య, అయా పార్టీల నాయకులు భీంకు ఘన నివాళులర్పిం చారు. భీం వర్ధంతి వేడుకలకు ఆదివాసీలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుమరంభీం అనుచరుడు కుమరం సూరు విగ్రహనికి మం త్రులు, ఎంపి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ఘన నివాళులర్పిం చారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కుమరం లాల్‌షా, సభ్యులు పెందూరు రాజేశ్వర్, మోతిరాం, జిల్లా గిరిజన సంక్షేమా ధికారి రమదేవి, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధి కారి దత్తరావు, డీఎల్‌పీవో ఒమర్ హుస్సేన్, మాజీ ఎంపీపీలు బాలేశ్వర్‌గౌడ్, కలాం పాల్గొన్నారు.

- ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లడుతూ కుమరంభీం స్ఫూర్తితో యువత ముందుకు సాగాలల ని చెప్పారు. జల్, జంగల్, జమీన్ హక్కుల కోసం పోరాడిన వీరుడు కుమరంభీం అని కొనియాడారు. జోడేఘాట్ అభివృద్ధి కేసీఆర్ హయంలోనే జరిగిందన్నారు. జిల్లాకు కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాగా పేరు పెట్టిన ఘనత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు.
- భీం మనమడు సోనేరావు మాట్లాడుతూ ప్రభుత్వం భీం ఆశయాలను నేరవేర్చాలని కోరారు. ఏజెన్సీలో గిరిజనులు సాగు చేస్తున్న భూములకు పట్టాలివ్వాలన్నారు. అసంపూర్తిగా ఉన్న జోడేఘాట్ రోడ్డును పూర్తి చేయాలని కోరారు. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఇంటి నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని తెలిపారు.
- కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ జల్ జంగల్ జమీన్ నినాదంతో గిరిజనుల అభివృద్ధికి, గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు, కుమరం భీం అని కొనియాడారు. కుమరంభీం స్ఫూర్తితో జిల్లా అభివృద్ధికి ప్రజల సంక్షేమంలో ముందుకు సాగుతామని తెలిపారు.
- మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, రావడంతో పోలీసులు పకడ్బందీ బందోబస్తును నిర్వహించారు. ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు, ప్రత్యేక పోలీసు బలగాలు భారీ బందో బస్తు నిర్వహించారు.



భీం సమాధి వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి, మాజీ ఎమ్మెల్యే కోనప్ప



భీం విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపీ నగేష్



భీం మనుమడు సోనేరావు కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను అందజేస్తున్న కలెక్టర్, ఐటీడీఏ పీవో

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు..

కుమరం భీం వర్ధంతి సందర్భంగా కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గోండి భాషలో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ చేసిన ప్రదర్శనలు అలరించాయి. ఈ మేరకు కళాకారులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఆయా ప్రభుత్వ శాఖలు స్టాళ్లను ఏర్పాటు చేశారు. మెడికల్ అండ్ హెల్త్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, సఖి, సమగ్ర గిరిజన అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ, గిరిజన సంక్షేమశాఖ, డీఆర్‌డీఏలు తమ తమ స్టాళ్లను ఏర్పాటు చేసి ఫొటో గ్యాలరీలను ప్రదర్శించారు.



నృత్యం చేస్తున్న కళాకారులు

ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు ఆత్మీయ సన్మానం

భీం వర్ధంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడంపై హర్షం

జైనూర్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): జల్, జంగల్ జమీన్ కోసం నైజాం ప్రభుత్వం తో సాయుధ పోరాటం చేసి అసువులు బాసిన కుమరం భీం వర్ధంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడంపై జైనూర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కుడ్మెత విశ్వనాథ్‌తో పాటు మండల నాయకులు మంగళవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుపటేల్‌ను శాలువాతో సన్మానం చేశారు. ఆశ్వయుజ మాసంలో శుద్ధ పౌర్ణమి రోజున వర్ధంతి నిర్వహణకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భీం వర్ధంతిని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా రాష్ట్ర పండుగ గా ప్రకటించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ కృషి చిరస్మరణీయమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీలు ఆత్రం ప్రకాష్, చిర్లె లక్ష్మణ్ యాదవ్, మాజీ సర్పంచులు మెస్రం భూపతి, నాయకులు మెస్రం అంబాజీ, కనక సుదర్శన్, కృష్ణ, సలీం, సుభూర్ ఖాన్, సిద్దు, కేశవ్ రావు జంగు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వాల్మీకి జయంతి

వాంకిడి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): వాంకిడి మండల కేంద్రంలోని గంగపుత్ర కాలనీలో రామాయణ రచయిత, ఆదికవి వాల్మీకి మహార్షి జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూల మాలలు వేసి పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో నాయకులు తుకారాం, సతీష్, మనోహర్, బాబురావు, పవన్, శ్రీను, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండలంలోని తాట్‌పల్లి గ్రామంలో మహార్షి వాల్మీకి జయంతిని బోయ (బేస్త) సమాజ్ కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఉన్న ఏకైక వాల్మీకి మహార్షి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గోపాల కాలా, అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దలు రాందాస్, బాలాజీ, ఫకీరా, బాపు, భాస్కర్, మోరేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన అధికారులు



ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

దహెగాం, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలంలోని పీకల గుండం గ్రామంలో రెండేళ్లుగా పొలాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు నోచుకోవడం లేదని 'ఆంధ్రజ్యోతి' టాబ్లాయిడ్ సోమవారం సంచికలో వార్త ప్రచురితం కావడం తో విద్యుత్ శాఖ అధికారులు స్పందించారు. ఈ మేరకు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారు. దీంతో రైతులు గజానంద్, లింగయ్య, బాపు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

చెత్తాచెదారం తొలగింపు

కాగజ్‌నగర్ టౌన్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా కళాశాల ఆవరణలో ఉన్న చెత్తాచెదారం తొలగించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి తూడూరు దత్తాత్రేయ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పరిశీలించి.. వివరాలు తెలుసుకుని..



ప్రాణహిత బ్యారేజీ నిర్మాణ స్థలం పరిశీలిస్తున్న రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్

కౌటాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రాణహిత నదిపై ప్రాజెక్టు ప్రతిపాదన స్థలాన్ని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్ మంగళవారం పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులను ప్రాణహిత నదిలో మట్టి, ఇసుక, రాయి స్వభావంపై అడిగి తెలుసుకున్నారు. ప్రాణహిత ప్రాజెక్టు నిర్మాణం కోసం రాష్ట్ర ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్ తుమ్మిడిహెట్టి ప్రాణహిత నదిని సందర్శించారు. ప్రాజెక్టు గతంలో నిర్మించేందుకు గుర్తించిన స్థలం, ప్రస్తుత ప్రతిపాదిత స్థలం గురించి అధి కారులు మ్యాప్ ద్వారా వివరించారు. ప్రాణహిత తీరంలో తిరిగి ప్రతీ విషయాన్ని పరిశీలించారు. సమగ్ర వివరాలు అందించాలని ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు తుమ్మిడిహెట్టికి ఎగువన వార్ధా, వైన్‌గంగల సంగమంతో ప్రాణహితగా ఏర్పడే ప్రాంతాన్ని మ్యాప్‌లో చూపించారు. ప్రధానంగా ఆయన ప్రాజెక్టు బ్యారేజీ నిర్మాణం జరిగే ప్రాంతం వివరాలు పూర్తి స్థాయిలో పరిశీలించారు. కొన్ని రోజులుగా ప్రాణహిత ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉండడం, అధికారులు పరిశీలించడం ప్రాజెక్టు నిర్మాణంపై ప్రాధాన్యత సంతరించుకుంది. పనులు పూర్తి చేస్తే రైతులకు సాగునీరు అందనుంది. కార్యక్రమంలో ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ సత్యరాజచంద్ర, కాగజ్‌నగర్ ఎస్ఈ రవికుమార్, ఈఈ ప్రభాకర్, తహసీల్దార్ ప్రమోద్‌కుమార్, డీఈ ఎల్లా వెంకటరమణ భద్రయ్య, తిరుపతి, భానుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

కోనప్ప జన్మదిన వేడుకలు

బెజ్జూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): బెజ్జూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జన్మదిన వేడుకల సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

కౌటాల, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపకున్నారు. కేకట్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అంతకు ముందు ఆలయాల్లో పూజలు నిర్వహించారు.

గురుకుల పాఠశాలను తరలిస్తే ఆందోళన



మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

సిర్పూర్(టి), అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని 18 ఎకరాల విస్తీర్ణం లో ఉన్న గురుకులం పాఠశాలను వేరే చోటికి తరలిస్తే ఆందోళన చేపడుతామని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురుకులం పాఠశాలను మంగళ వారం సందర్శించారు. అప్పటికే గేటుకు తాళం వేసి ఉండడంతో ప్రధాన గేటు వద్దనే మాట్లాడారు. పాఠశాలలో కొన్ని గదులు బాగున్నాయని అన్నారు. వాటికి తోడు మరికొన్ని ప్రత్యామ్నాయ షెడ్లు ఏర్పాటు చేసినట్లయితే ఇక్కడే విద్యార్థులకు విద్యాబోధన చేయవచ్చన్నారు. పాఠశాలను తరలిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తా మన్నారు. తెలంగాణ రాష్ట్ర రీజినల్ కో ఆర్డినేటర్ అరుణకుమారితో మాట్లాడారు. పాఠశాలను సందర్శించి ఇక్కడే విద్యార్థులకు బోధిం చాలని కోరారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ అభ్యర్థులకు పార్టీ బీ-ఫాం టికెట్లు ఎవరు ఇస్తారని విలేకరులు ప్రశ్నించగా పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు బీ-ఫాంలు అందజేస్తామని తెలిపారు. ఆయన నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

దళిత సంఘం నాయకుల నిరసన



కౌటాలలో నిరసన తెలియజేస్తున్న దళిత సంఘం నాయకులు

కౌటాల, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సుప్రీంకోర్టు జడ్జి బీఆర్ గవల్‌ని అవమానపరిచిన రాకేష్ కిశోర్‌పై దేశ ద్రోహి కేసు పెట్టి ఉరి తీయాలని కోరుతూ మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ దాడిని ప్రతి దళిత వ్యక్తి ఖండిస్తూ నిరసించాలని నాయకులు విశ్వనాథ్ కోరారు. కార్యక్రమంలో బౌద్ధ సంఘం నాయకులు జానకీరాం, అశోక్, ప్రకాష్, హేమాజీ, సత్యనారాయణ, నాందేవ్ పాల్గొన్నారు.

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్‌ను అవమానించేలా పాల్పడడం సరికాదని పలువురు అన్నారు. మంగళవారం నల్ల బ్యాడ్జీల ధరించి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటి, భారతీయ బౌద్ధ మహాసభ, సమతా సైనిక్, సమతా సొసైటీ, విశ్రాంత ఉద్యోగుల సంఘం, తదితర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పశువులను రోడ్లపై వదలకూడదు

ఆసిఫాబాద్, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యజ మానులు తమ పశువులను రోడ్లపై వదిలి వేయకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గజానంద్ అన్నారు. స్థానికంగా మంగళవారం ఆయన మాట్లాడారు. పశువులు రోడ్లపై వదలడం వల్ల వాహనదారులకు నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. దీంతో ప్రాణహాని జరిగే అవకాశం ఉందని తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిక



కోనేరు కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు

బెజ్జూరు, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మర్తిడి గ్రామంలో సలుగుపల్లి, మద్దిగూడ, అందుగులగూడ, బారెగూడ గ్రామాలకు చెందిన బీజేపీతో పాటు ఇతర పార్టీల కు చెందిన నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోనప్ప మాట్లాడుతూ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

తిర్యాణి, అక్టోబరు 7 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రొంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు అనిల్‌గౌడ్ సమక్షంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు కోర్వెత్ నాందేవ్, తుకారాం, కిరణ్, సాగర్, నానేశ్వర్, సురేందర్, మధుకర్, అనంతరావు, కుమార్, అఖిల, సుధాకర్, గోవింద్‌తో పాటు 50 మంది నాయకులకు కాంగ్రెస్ కండువాలు వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకుల సాగర్, వెంకటేశంగౌడ్, కిష్టయ్య, సురేష్, హరీష్, అమర్, సాయికిరణ్, దేవ్, చిన్నయ్య, అశోక్, గజన్, మాదవ్, దౌలత్‌రావు, రవి, జనంత్‌రావు, గుణవంతరావు, సోను, మధుకర్, గణపతి, రాంషా, సురేష్, రాము, సునీల్, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.